


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 13-02-2024 సంపుటి : 06 సంచిక : 157 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఎన్నికల సీజన్ షురూ..

### మళ్లీ పోరుబాట పట్టిన ఉద్యోగ సంఘాలు.. పూర్తి వివరాలు..



విజయవాడ, ఫిబ్రవరి 12 ,ఏపీలో ఉద్యోగ సంఘాలు మరోసారి ఆందోళనలకు సిద్ధమయ్యాయి. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. కార్యాచరణ ప్రకటించారు ఉగ్యోగ సంఘాల నేత లు.దాంతో.. ఉద్యోగ సంఘాలను ఏపీ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానిం చింది. 13 ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్‌కమిటీ భేటీ అయింది. ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తారు కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు. గతంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవటం, ఏపీ ప్రభుత్వంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండడంతో.. బకాయిల చెల్లింపు, మధ్యంతర భృతిపై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.ఇక.. ఎన్నికల సమయంలో ఏపీ ప్రభుత్వంపై ఉద్యోగ సంఘాలు ఒత్తిడి పెంచుతూ మరోసారి ఆందోళనకు సిద్ధమయ్యాయి. ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనకు రెడీ అవుతున్నట్లు ఏపీ ఉద్యోగ సంఘాల జేఏసీ తెలిపింది. ఈ నెల 15, 16 తేదీల్లో భోజన విరామంలో ఆందోళనలు, 17న ర్యాలీలు.. 20న కలెక్టరేట్ల దగ్గర ధర్నాలు చేయనున్నట్లు వెల్లడించారు ఉద్యోగ సంఘాల నేతలు. అప్పటికి.. ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 27న చలో విజయవాడకు సిద్ధమని ప్రకటించారు. పరిస్థితులు చేయి దాటితే.. సమ్మెకు కూడా వెనుకాడబోమని కూడా ఏపీ ఉద్యోగ సంఘాల నేతలు హెచ్చరించారు. సంఘాలతో ఏపీ ప్రభుత్వం చర్చలు జరపబోతోంది.

## ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చాం

### పూర్వపు ప్రభుత్వంతో పోలిస్తే బిజెపి హయామే మేలు
### గత ప్రభుత్వంలో నియామకాల పూర్తికి అసాధారణ 'జాప్యం'
### రోజ్‌గార్ మేలా కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : గడచిన పది సంవత్సరాలలో పూర్వపు ప్రభుత్వం పని తీరుతో పోలిస్తే తన ప్రభుత్వం ఒకటిన్నర రెట్లు ఉద్యోగాలు ఇచ్చిందని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. ఢిల్లీలో రోజ్‌గార్ మేలా కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లక్ష మందికి పైగా యువజనులకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నియామక పత్రాలను ప్రధాని మోడీ అందజేస్తూ, నియామక ప్రక్రియల పరిపూర్తికి అసాధారణంగా 'దీర్ఘ వ్యవధి' తీసుకున్నందుకు పూర్వపు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అది లంచగొండితనానికి దారి తీసిందని ఆయన విమర్శించారు.తన ప్రభుత్వం పారదర్శకత తీసుకువచ్చిందని, నియామకాలు నిర్ణీత వ్యవధిలో జరిగే విధంగా కృషి చేస్తున్నదని మోడీ తెలిపారు. తమ అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని, కఠిన శ్రమ, ప్రతిభ ద్వారా ప్రభుత్వ వ్యవస్థలో తమకు ఒక చోటు చూసుకోగలమని యువజనులు ఇప్పుడు విశ్వసిస్తున్నారని ఆయన చెప్పారు. ఒక కోటి గృహాల కోసం ఇళ్లపైన సౌర శక్తి ఏర్పాటు పథకం గాని, మౌలిక వసతుల కల్పనలో భారీ స్థాయి పెట్టుబడి గాని తన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పెక్కు ఉద్యోగావకాశాల సృష్టి జరుగుతున్నదని ప్రధాని తెలియజేశారు. లక్షా పాతిక వేల పైచిలుకు స్టార్టప్‌లతో ఈ రంగంలో భారత్ మూడవ అతిపెద్ద ఎకోసిస్టమ్ కలిగి ఉన్నదని, చిన్న నగరాలలో సైతం యువత కొత్త సంస్థలు నెలకొల్పుతున్నారని మోడీ వెల్లడించారు. అది లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తున్నదని ఆయన తెలిపారు.ప్రయాణికులకు సౌకర్యం, సుఖమయ ప్రయాణాన్ని పెంచేందుకు వందే భారత్‌లో మాదిరి నలభై వేల ఆధునిక బోగీలను తయారు చేయనున్నట్లు, సాధారణ రైళ్లలో ప్రవేశపెట్టనున్నట్లు మోడీ చెప్పారు. పూర్వపు ప్రభుత్వం రైల్వేలపై తగినంత శ్రద్ధ చూపలేదని మోడీ ఆరోపిస్తూ, మొత్తం రైల్వే రంగం ఇప్పుడు పరివర్తన చెందుతున్నదని తెలిపారు. తన ప్రభుత్వం స్టార్టప్‌లకు పన్ను రిబేట్‌లు విస్తరించిందని ప్రధాని వెల్లడించారు. పరిశోధన, సృజనాత్మకత కోసం లక్ష రూపాయల నిధి ఏర్పాటు చేసినట్లు మోడీ తెలిపారు.

## ఏపీ సచివాలయంలో ఉద్యోగుల సమస్యలపై చర్చలు

### మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

అమరావతి,ఫిబ్రవరి12(ఆర్ఎన్ఎ): అమరావతిలోని ఏపీ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అయింది. పెండింగ్ డీఏ, ఏపీజీఎల్ఐ, ఐఆర్, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తిచేయడం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు పరిష్కారం తదితర అంశాలపై చర్చిస్తున్నారు. మరోవైపు.. ప్రభుత్వంతో చర్చలు ఫలించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఉద్యోగ సంఘాల నేతలు ప్రకటించారు. దీంతో ఈ చర్చలపై ఉత్కంఠ నెలకొంది.ఈ సమావేశంలో ప్రభుత్వం తరఫున ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ జవహర్ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల నేతల్లో ఏపీజేఈసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీఎన్జీవో అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, సచివాలయ సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఏపీటీఎఫ్, యుటిఎఫ్ ప్రతినిధులు హాజరయ్యారు.

## శ్రీవారిని దర్శించుకొన్న ప్రముఖులు







స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో ఉదయం సుప్రభాత సేవ, రుద్రహోమము దృష్టి దుర్గా హోమము నిర్వహించడం జరిగిందని కర్నూల్ నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర్ రావు తెలిపారు, మూడవ రోజు సాయంత్రం శ్రీవారు చంద్రప్రభ వాహనం పై పుర వీధుల్లో మంగళ వాయిద్యాల కోలాటాల మధ్యలో భక్తులకు దర్శనం ఇచ్చారు.మాజీ ఎమ్మెల్సీ కేజీ ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు .ఈరోజు 1000 మందికి అన్నప్రసాదం స్వీకరించడం జరిగినది. కార్యక్రమం లో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం సలహాదారులు హెచ్ కె మనోహర్ రావు గారు, సభ్యులు మాధవప్రభు, ఎణ ప్రభాకర్ రావు, మనోహర రావు, ఉమేష్ గారు, రాజేష్ శర్మ, విజయభాస్కర్ గారు, శ్రీనాథ్ గారు దుర్గ ప్రసాద్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన - ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ ఎ.పద్మజ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా గడువులోపే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు.అలాగే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న హౌసింగ్, విద్య, వైద్యం, వ్యవసాయం, లేబర్ మొబలైజేషన్, డిఆర్డిఏ ద్వారా లబ్ధిదారుల సంక్షేమ పథకాలు తదితర అంశాల్లో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీతకాల పరిమితిలోగా సాధించాలన్నారు. రానున్న ఎన్నికల నిర్వహణకు అధికారులకు అప్పగించిన పనులను ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 164 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## ఆరోపనలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

### షర్మిలకు మంత్రి రోజా కౌంటర్..!




అమరావతి,ఫిబ్రవరి12 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేడి పెరుగుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వార్ నడుస్తోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన అన్న ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారామె. ఈ నేపథ్యంలో నగరికెళ్లి మంత్రి రోజాపై ఘాటు విమర్శలు గుప్పించారు.నగరి నియోజకవర్గంలో నలుగురు మంత్రులతో పాటు ఒక ఎమ్మెల్యే ఉన్నారూ.. ఇష్టానుసారంగా దోచుకు ంటున్నారని షర్మిల విమర్శలు చేశారు. గ్రావెల్, చెరువులో మట్టితో పాటు వెంచర్లు వేసే రియల్టర్ల నుంచి ముడుపులు తీసుకుంటూ నియోజకవర్గం అంతా దోచుకున్నా రని విమర్శించారు. అక్కడితో ఆగకు ండా రోజాతో పాటు ఆమె భర్త, ఆమె ఇద్దరి సోదరులు కూడా మంత్రు లుగా చెలామణి అవుతూ ప్రజల నుంచి కమీషన్లు పిండుకుంటు న్నారని షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. " అమ్మా రోజమ్మ నువ్వు నా గతం గురించి గుర్తు పెట్టుకొని నీ గతాన్ని మర్చిపోయినట్టున్నావు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.షర్మిల వ్యాఖ్యలపై మంత్రి రోజా సోమవారం మీడియా సమక్షంలో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపనల్లో ఒక్కదాన్నైనా నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని షర్మిలకు రోజా కౌంటర్ ఇచ్చారు. వైఎస్సార్ బిడ్డ అని .. చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే రకం కాదని షర్మిలకు కౌంటర్ ఇచ్చారు.తన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపణల్లో షర్మిల ఒక్కదాన్నై నా నిరూపిస్తే రాజకీయాల నుంచి దూరమవుతానని రోజా సవాల్ విసిరారారు. తన సొంత కష్టంతో ఎవరి మద్దతు లేకుండా సినిమా ల్లోనూ, రాజకీయాల్లో ఎదిగానని ఘాటైన కౌంటర్ ఇచ్చారు.నగరి తన వూరు కాకపోయినా.. సినిమాలు, టీవీ షోలు వదులుకుని, సేవ చేయాలనే తలంపుతో ఇక్కడికి వచ్చానని రోజా అన్నారు. ఆడబిడ్డ అయిన తనకు అన్నలతో పాటు భర్త అండగా నిలబడడం చాలా గొప్ప విషయమ న్నారు. ఈ రోజు వరకూ తన వాళ్లు ఒక్క పదవి కూడా తీసుకోలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి ఎవరినీ బెదిరించలేదన్నారు. ఎక్కడా డబ్బు తీసుకోలేదన్నారు. ఇన్ని రోజులు వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డ అనే కారణంతోనే షర్మిలను అందరూ గౌరవించారని రోజా అన్నారు. వైఎస్సార్ ఆత్మ క్షోభించే విధంగా షర్మిల కాంగ్రెస్‌లో చేరడాన్ని వైఎస్సార్ అభిమానులు తట్టుకోలేకపోతున్నారన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 13-02-2024

## విభజన సమస్యలకు చెల్లుచీటి !

ఎన్నికలకు మరెంతో సమయం లేదు. గత పదేళ్లుగా విబజన హామీలు గాలికి పోయాయి. ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం అభివృద్ధి పనులను ప్రారంభించినా పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణతో పోలిస్తే ఎపి ఓ రకంగా బాగా నష్టపోయింది. అక్కడ పదేళ్లుగా ఇద్దు ముఖ్యమంత్రులు మారినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. కేంద్రాన్ని నిలదీసే స్థితిలో వైఎస్ జగన్ లేరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన షర్మిల విభజన హామీలపై గట్టిగానే నిలదీస్తున్నారు. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాలకు కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తే సింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి బిజెపి వద్ద ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయడంలేదు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించుకునే ప్రయత్నం చేస్తోంది. నీటి వాటాలను సమంగా పంచితే వివాదాలు రావు. ఈ విషయంలో కూడా కేంద్రం పెద్దన్న పాత్ర పోషిండం లేదు. అలాగే విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఎన్నికల ముందు అయినా విబజన సమస్యలపై ఇరు రాష్ట్రాల నేతలు పోరాడాలి. ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరడంలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించడంలేదు. అక్కడ వైసిపిని, ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడంలో స్థానిక బిజెపి నేతలు బిజీగా ఉన్నారు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. దీనికి తోడు ఎపిలో ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే.. అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడడంలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోలేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేసింది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. మోడీని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశ విదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించే వారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగు తున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. ఉభయ రాష్ట్రాల సమస్య లను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు భక్తుల విరాళం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కౌతాళం..శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు కడివేళ్ళ వాస్తవ్యులు పి స్రవంతి వైఫ్ ఆఫ్ పుచ్చకాయల విరుపాక్ష రెడ్డి వారు ?.50,116/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన సూపర్డెంట్ కే వెంకటేశ్వర్లు, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఎస్. లక్ష్మీరెడ్డి, పి.వీరారెడ్డి దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు స్పందనకు 102 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి.




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12 – జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 102 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ స్పందన ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్దలు మొదలగునవి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ సీఐ రవీంద్ర హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు వెన్ను దన్నుగా నిలిచిన ఆడుదాం ఆంధ్ర..

### ఆడుదాం ఆంధ్రతో మట్టిలో మాణిక్యాలకు మెరుగులు
### ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు



కోసిగి, ఫిబ్రవరి 12(విభారె న్యూస్) రాయలసీమ పశ్చిమ ప్రాంతం, మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం వందగల్లు గ్రామ సచివాలయం నుంచి బాలుర ఖోఖో జట్టు విశాఖపట్నం నందు జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా సోమవారం ఉదయం నిర్వహించిన క్వార్టర్ ఫైనల్ నందు కర్నూలు (వందగల్లు), నుంచి కృష్ణ జిల్లాల మధ్య హోరా హోరీగా సాగిన మ్యాచ్లో మన కర్నూలు(వందగల్లు) జిల్లా జట్టు ఓటమి చవిచూసింది. ఐనా రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల నందు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఆటగాడుగా వందగల్లుకు నేలకోసిగి రమేష్ ఎంపిక కావడం మనకు గర్వకారణం. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి,కోసిగి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి ఫోను ద్వారా అభినందనలు తెలియజేసిన అనంతరం వారు మాట్లాడుతూ,గెలుపు ఓటమిలు సమానంగా తీసుకోవాలని,ఓటమి విజయానికి బాటలు వేస్తుందని,రాష్ట్ర స్థాయి వరకు మన నియోజకవర్గం పేరును తీసుకువెళ్ళినందుకు అభినందనలు తెలియజేశారు. మట్టిలో మాణిక్యాలకు మెరుగులు దిద్ది రాష్ట్రస్థాయిలో వన్నె తెచ్చిన గ్రామీణ ప్రాంతానికి చెందిన మన నియోజకవర్గ క్రీడాకారులు మొదటిగా సచివాలయం, మండల,నియోజకవర్గం,జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి,రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జరిగిన మొదటి మ్యాచ్ పశ్చిమ గోదావరి జిల్లాపై గెలిచి,క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో కృష్ణ జిల్లాకు గట్టి పోటీని ఇచ్చి శభాష్ అంటూ క్రీడాకారుల మన్ననలు పొందారు. కోసిగి పీడీ ఖలీల్ అహ్మద్,కోచ్ ధర్మరాజు,ఇతర పీడీలు,పిఈటిలు,గ్రామ పెద్దలు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని క్రీడాకారులు కొనియాడారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గోళ్ళ రాజేష్

### పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు లక్షి నరసింహ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12–వైయస్ షర్మిల రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ హెచ్చరించారు. నంద్యాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయనకు జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్, పార్లమెంట్ అబ్జర్వర్ బండి జకరయ్యలు పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తుందని వారు పేర్కొన్నారు. టిడిపి, జనసేన, బిజెపిలు కలిసిపోయాయని, వారికి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, కావున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గోళ్ల రాజేష్ మాట్లాడుతూ గతంలో తాను చరమగీతం పాడాలంటే రాష్ట్రం లో, దేశంలో కాంగ్రెస్ పార్టీ రావా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ , అబ్దుల్ రెహ్మాన్ , మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం లో ప్రతి సోమవారం స్పందన

### డాక్టర్ అంకిరెడ్డి అసిస్టెంట్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12–:– ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఉంటుందని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి పేర్కొన్నారు . ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం స్పందన ద్వారా ప్రజల నుంచి అందే వినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించేందుకు స్పందన అని అన్నారు . పురపాలక సంఘం కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందనలో పట్టణంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పందన వినతులనుస్వీకరించుటకు కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మెప్మా సీ ఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి . మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ నిరీక్షణ. పాల్గొన్నారు.

## సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : శ్రీమతి బుట్టా రేణుక..



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 ఎమ్మిగనూరు..ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు శిల్పా ఎస్టేట్ వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఈనెల 18వ తేదీన అనంతపురంలో జరిగే సిద్ధం..! కార్యక్రమంపై ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మిగనూరు నుంచి భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం సిద్ధాం కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు,చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,ఇన్ ఛార్జ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలాని కోరారు. సమావేశం అనంతరం సిద్ధాం కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు.

## నాగమయ్య విగ్రహ ప్రతిష్ట లో అభిరుచి మధు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12– నంద్యాల పట్టణం నడిగడ్డ యందు సోమవారం నాడు జరిగిన నాగమయ్య ప్రతిష్ట కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పాల్గొన్నారు. పసుపల శివ సాయి ఆహ్వానం మేరకు నడిగడ్డ లో ఉన్నటువంటి కేకే ఫంక్షన్ హాల్ ప్రక్కన నాగమయ్య స్వామి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో అభిరుచి మధు తో పాటు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాశెట్టి కృష్ణమూర్తి నంద్యాల పట్టణ అధ్యక్షుడు కాశెట్టి చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షుడు ఉపేంద్ర రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు భక్తుల విరాళం..

విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కౌతాళం. శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు ఉరవకొండ వాస్తవ్యులు వై.నరసింహులు, కుటుంబ సభ్యులు వారు ?.50,100/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన సిబ్బంది జి. మల్లికార్జున, కే.బి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# టిడ్కో గృహల పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12- నంద్యాల పట్టణం ఎస్ ఆర్ బీసి యందు నిర్మించిన టిడ్కో గ్రుహలను సోమవారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గ్రుహలను పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బంది కి తగు సూచనలు చేశామని తెలిపారు. కమిషనర్ వెంట టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. రెజ్వాన. టిడ్కో గ్రుహలకు సంబంధించిన అధికారులు ఉన్నారు.

# స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ వారు అన్నదానం

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారిని పద్మజ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ కే శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా సోమవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారిని పద్మజ గారు ముఖ్యఅతిథిగా హాజరై స్పందన అర్జిదారులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష,రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిని మాట్లాడుతూ అర్జీదారుల కోసం రెడ్ క్రాస్ వారు చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు.

# గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు..

## డి.బెళగల్ నందు 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం



కోసిగి,ఫిబ్రవరి 12(విభారె న్యూస్) ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా మంత్రాలయం శాసనసభ్యులు శ్రీ వై బాలనాగిరెడ్డి కోసిగి మండలం డి బెళగల్ గ్రామ సచివాలయం నందు జిజిపి నిధుల క్రింద దాదాపు 35లక్షల రూపాయలతో సిసి రోడ్లు పనులకు కేటాయించడం జరిగిందని కోసిగి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అదేశాల మేరకు సోమవారం కోసిగి మండలం డి బెళగల్ గ్రామం నందు సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసి,పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిర్దేశించిన ప్రకారం పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు.ఈకార్య క్రమం లో యంపిపి ఈరన్న,బుళ్ళి నరసింహులు,దొడ్డి నర్సన్న, బసిరెడ్డి,వీరన్న గౌడ్, ఉరుకుందప్ప,రవి గౌడ్,సూర్య కాంత రెడ్డి,మల్లికార్జున రెడ్డి,జనార్ధన్ రెడ్డి ఈడిగ భీమయ్య,డీలర్ ఈరన్న,వగ్రి నర్సప్ప,బజారి తదితరులు పాల్గొన్నారు.



# కురువ భూషన్నకు డాక్టరేట్ అవార్డు..

- భూషన్నను ప్రశంసించిన పలువురు ప్రముఖులు..



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కర్నూలు..మినిస్టర్ ఫ్రెండ్షిప్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాదు తెలంగాణలో రవీంద్రభారతిలో కళా సామాజిక పరిపూర్ణత పరిపూర్ణత కలిగిన అనేక ఆ సామాజిక సేవలను చేసినటువంటి వ్యక్తులను గుర్తించి ఈరోజు రవీంద్రభారతిలో కర్నూలు జిల్లా చెందినటువంటి కురువ బూసన్న కుమారుడు కురువ నాగేష్ ప్రజాసేవ బ్లడ్ ద్వారా ఏమి విద్యార్థి సమస్యలు ఐతే ఏమి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తిని మహిళలపై అత్యాచారాలు మానభంగాలు హక్కులను సందర్భంగా ఉమెన్ రైట్స్ నేషనల్ ప్రొడక్షన్ కౌన్సిల్ నేషనల్ అధ్యక్షుడు కురువ నాగేష్ మహిళలకు జరుగుతున్నటువంటి సమస్యలు ఏదైతే ఉంటే తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించడానికి తన వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటాడు కాబట్టి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి కులం చూడడు మతం చూడడు రాజకీయం చూడడు వర్గం చూడడు ఎవరికి ఏ సమస్య ఉన్న ఆయన వినియోగించుకున్న వెంటనే ఆ సమస్యలను తీర్చడానికి తన వంతుగా కృషి చేస్తున్నందుకు కరోనా సమయంలో కూడా హాస్పిటల్లో ఉంటే పేషెంట్లను చూసి మాట్లాడి వారి యొక్క ట్రీట్మెంట్ కావాల్సిన డాక్టర్ తో మాట్లాడించి ట్రీట్మెంట్ కూడా ఇప్పించడం జరిగినది అదేవిధంగా స్కూల్లో కాలేజీలో పిల్లలకు అధిక ఫీజులు వేస్తే ఆ పేజీలు పరిష్కరించాలని తన ముందుకు మాట్లాడి ఆ ఫీజులు కూడా తగ్గించడం జరిగినది కరుణ సమయంలో కూడా తన ప్రాణాన్ని లెక్కచేయకుండా పేషెంట్ల దగ్గరికి వెళ్లి వయసులో ఏదైనా ట్రీట్మెంట్ కావాలంటే డాక్టర్ మాట్లాడించి అదే విధంగా కరోనా సమయంలో కూడా అన్నదాన కార్యక్రమాలు చేయడము జరిగినది తాను ప్రజాసేవ బ్లడ్ ద్వారా కూడా పేషెంట్లకు రక్తం కావాల్సి ఉంటే తాను వెంటనే వెళ్లి వారికి రక్తము ఇప్పించడం కూడా జరుగుతున్నది నిరుపేద కుటుంబాలు. తనకు ఫోన్ చేసిన వెంటనే. ముసలి వాళ్లకు కూడా పింఛన్లు అయితే ఏమి ఆపరేషన్ అయితే మొన్న కూడా తెలంగాణలోని అల్లంపూరు జోగులాంబగు చెందినటువంటి శేఖర్ అనే వ్యక్తికి బ్లడ్ అవసరం ఉంటే ప్రజాసేవ బ్లడ్ ద్వారా రక్తం కూడా ఇవ్వడం జరిగినది అదేవిధంగా ఆ వ్యక్తికి తన కలలో పాము కాటేస్తే వెంటనే ఫోన్ చేసిన వెంటనే హాస్పిటల్ తీసుకుపోయి హాస్పిటల్ జాయిన్ చేపించి డాక్టర్ తో మాట్లాడించి ట్రీట్మెంట్ ఇప్పించి తన కుటుంబాలతో మాట్లాడించి భరోసా కల్పించడం పేద కుటుంబాల కోసం ఎవరైనా పెళ్లి కాని వారు ఉంటే తనకు ఫోన్ చేస్తే వారికి ఆ పేషంట్ దగ్గరికి వెళ్లి హాస్పిటల్ చేర్పించి వారికి ఏదైతే ట్రీట్మెంట్ కావనో ఆ డాక్టర్ను పిలిపించి వెంటనే మాట్లాడించి ట్రీట్మెంట్ కూడా ఇప్పించడం జరుగుతున్నది ఇప్పించి జరగడం జరిగినది కుటుంబాలు తాను ఒక సమస్య తన దగ్గరకు వస్తే. తనవంతుగా పరిష్కరించడానికి అన్ని విధాలుగా సహకరిస్తూ ముందుకు వెళుతున్నాడు ఆయన చేసిన అనేక సామాజిక సేవలను గుర్తించి హైదరాబాదులో రవీందర్ భారతిలో తెలంగాణ ఎంపీ డాక్టర్ వేణుగోపాల్ ఆచారి సినిమా యాక్టర్ నటుడు డాక్టర్ మాలిక్ పద్మశ్రీ అవార్డు ఆచారి ఆచార్య కొలుకూరి శత చిత్రాల నిర్మాత తుమ్మలపల్లి గ్రామ సత్యనారాయణ డాక్టర్ నాగేశ్వరం శంకర్రావు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి విల్సన్ అందరి చేతుల మీదుగా కర్నూలుకు చెందినటువంటి కురువ బూసన్న కుమారుడు కురువ నాగేష్ కి డాక్టరేటు వారి అందరూ చేతులు మీదుగా అందుకోవడం నాకు చాలా సంతషంగా ఉన్నది ఈ కార్యక్రమంలో కురువ నాగేష్ మాట్లాడుతూ నేను కర్నూలుకు చెందినటువంటి వ్యక్తిని కనుక కానీ నన్ని హైదరాబాదు లోని తెలంగాణ అరవింద బాధితులు నన్ను పిలిపించి మినిస్టర్ ఫ్రెండ్షిప్ యూనివర్సిటీ కి నేను చేసిన సేవలను గుర్తించి నాకు డాక్టర్ ఇచ్చినందుకు వారికి శిరస్సు ఉంచి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను నాకు 28 రాష్ట్రాల ప్రజలు అయితే ఏమి ప్రజా సంఘాలైతే కుల సంఘాలైతే మీ విద్యార్థి సంఘాలు అయితే మహిళా సంఘాలైతే లాయర్ సంఘాలైతే నా ఫ్రెండ్స్ నా కుటుంబ సభ్యులు ప్రెస్ మీడియా న్యూస్ ఆల్ పెప్పర్. వారి అందరూ నాకు సపోర్ట్ చేసి మీరందరూ సపోర్ట్ చేసి నందుకు నా ఒక్క. శిరస్సు వంచి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఇంకా ముందు మీ అందరి సపోర్ట్ ద్వారా ఇంకా అనేక ప్రజలకు సేవ చేయడానికి ముందు మునుముందు ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చి మీ తమ్ముడుగా ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పి మాట ఇస్తున్నాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన తల్లిదండ్రులకు కురువ బూసన్న కురువ ఈశ్వరమ్మ లకు వారి కుమారుడిగా పుట్టడం నా యొక్క పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నాను మా తల్లిదండ్రులకు వాళ్ళ పాదాలకు నమస్కరించి శిరస్సు వంచి నా ఒక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కి అయితే తేదీ 12 0 2 2024 ఉదయము 11 గంటలకు నీకు ఎటువంటి సమస్య ఉన్న నా ఫోన్ చేయవచ్చు 8919587115 9866141570 ఈ నంబరు కాల్ చేయండి నన్ను బళ్లారి చౌరస్తా సంపత్ నగర్ మా కార్యాలయం లో కలవచ్చు..

# పల్లెకుపోదాం కోడుమూరు అసెంబ్లీలో విజయవంతం



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కోడుమూరు.. కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు నగరం లోని పెద్దబోయగేరి నందు పల్లెకుపోదాం కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళినా యుడు కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ చివరి రోజు దాదపుగా కోడుమూరు అసెంబ్లీ నందు అన్ని గ్రామాలలో విజ యవం తంగా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అసెంబ్లీ నా యకులు మండల నాయకులు గ్రామ నాయకులు అందరూ కలిసి విజయవం తంగా నిర్వహి డం పెద్ద బోయగేరి నందు అక్కడ వాల్మీకిల్లో జరిగినటువంటి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొనడం అలాగే మన భారత ప్రధాని నరేంద్రమోడీ ఇస్తున్నటు వంటి పథకాలను వివరిం చడం 2024 కాలమాన పట్టికను క్యాలెండర్ ప్రతి ఇంటికి చేరవేయడం గ్రామ గ్రామాన కమలం మోడీ అనే అందరికీ తెలిసినటు వంటి విషయమేమిటంటే ప్రతి ఒక్క పథకం కేంద్రం ఇస్తున్నటువంటిది కానీ మాకు ఇస్తున్నవారు మాత్రం ఇది మా ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం ఇస్తున్నదని చెప్తున్నారు కానీ గ్రామీణ వ్యవస్థ మరి అంత అవగాహన లేకుండా లేరని అయ్యా జగన్మోహన్ రెడ్డి గ్రామ ప్రజలకి అంత తెలుసు కాని తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు.

# రేమట గ్రామ పెండింగ్ రోడ్డును పూర్తి చేయాలి.

## రవికుమార్,రాష్ట్ర అధ్యక్షులు,ఆర్వీపీఎస్.

విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కర్నూలు..కర్నూలు మండలంలోని ఉల్చాల నుండి రేమట గ్రామానికి చేపట్టిన రోడ్డు నిర్మాణం పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాయలసీమ విద్యార్థి పోరాట సమితి, గ్రామ ప్రజలు,ప్రజా సంఘాల పోరాట ఫలితంగా గత ఏడాది సెప్టెంబర్ నెల 18వ తేదిన కర్నూలు మండలంలో గల ఉల్చాల గ్రామం నుండి రేమట మీదుగా కొత్తకోట గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులు మొదలుపెట్టి ఇరవైరోజులపాటు రోడ్డు నిర్మాణం చేసారని అయితే ఉల్చాల నుండి రేమట గ్రామానికి ఏడు కిలోమీటర్లకు గానూ కేవలం ఐదు కిలోమీటర్లు మాత్రమే రోడ్డు నిర్మాణం పూర్తి చేసి రెండు కిలోమీటర్ల మేర అలాగే వదిలేసారని అలా వదిలేసిన రోడ్డు తీవ్రంగా గుంతలతో వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల రేమటగ్రామ ప్రజలేగాక ఆ రహదారిలో ప్రయానించే అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావునా తక్షణమే రేమట గ్రామానికి పెండింగ్ లో వున్న రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని కోరారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు మాట్లాడుతూ సంబంధిత నివేదికను ప్రభుత్వానికి,పై అధికారులకు పంపుతామని హామీ ఇచ్చారని రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్,వసంత్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకొన్న ప్రముఖులు..



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కర్నూలు..స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో ఉదయం సుప్రభాత సేవ, మహా నారాయణ హోమం నిర్వహించడం జరిగిందని కర్నూల్ నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర్ రావు తెలిపారు,రెండవ రోజు శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్ వి సుబ్రహ్మణ్యం,హైకోర్టు మాజీ జస్టిస్ భవాని ప్రసాద్,ఆంధ్రప్రదేశ్ మాజీ ఎన్నికల అధికారి, నాయక్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, తెలంగాణ మాజీ ఎన్నికల అధికారి నాగిరెడ్డి,మాజీ జిల్లా కలెక్టర్ రామచంద్ర నాయక్,గాడిచార్ల ఫౌండేషన్ అధ్యక్షులు కే.చంద్రశేఖర కల్కురా రిటైర్డ్ పోస్టల్ సూపరిండెంట్ కె.వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు అని సంఘం రాష్ట్ర కోశాధికారి హెచ్ కె మనోహర్ రావు తెలిపారు. సాయంత్రం శ్రీవారు గజ వాహనం పై పుర వీధుల్లో మంగళ వాయిద్యాల కోలాటాల మధ్యలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బ్రాహ్మణ సంఘం సభ్యులు మాధవప్రబు,కే.జి.ప్రభాకర్ రావు,మనోహర రావు, దుర్గ ప్రసాద్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని కలిసిన భారతరత్న కర్పూరీ ఠాకూర్ కుటుంబం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరీ ఠాకూర్ కుటుంబాన్ని ప్రధాని మోడీ కలిశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పలు విషయాలను ప్రధాని వారితో పంచుకున్నారు. వారితో కలిసి దిగిన ఓ ఫొటోను మోడీ 'ఎక్స్' ట్విట్టర్‌లో పంచుకున్నారు. కర్పూరీ ఠాకూర్‌ను జన్ నాయక్‌గా బీహార్ ప్రజలు పిలుచుకుంటారు. 1970 నుంచి 1971 వరకు.. అటు తర్వాత 1977 నుంచి 1979 వరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో బీహార్ రాజకీయ ముఖ చిత్రంపై ఆయన చెరగని ముద్ర వేశారు. సమాజంలోని వెనుకబడిన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతిలో కర్పూరీ ఠాకూర్ కీలక పాత్ర పోషించారని ప్రధాని మోడీ కొనియాడారు. ఆయన జీవితం తరతరాల భారతీయులకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.

## 14 వ తేదీ బుధవారము వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు..



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కర్నూలు (జిల్లా ప్రతినిధి).. వసంత పంచమి(14-02-2024, బుధవారము, రేవతి నక్షత్రము) విద్యార్థిని విద్యార్థుల కొరకు నూతనముగా అక్షరాభ్యాసము చేయు బాల బాలికలకు వసంత పంచమి ఈ విశేష పర్వదినమును పురస్కరించుకొని ఉన్నత మేధా బుద్ధి సిద్ధి కొరకు విద్యా గణపతి హోమము, మేధా సూక్త హోమము,శ్రీ దక్షిణామూర్తి హోమము విశేష ద్రవ్యములతో మన సూర్యదేవాలయము నందు కృష్ణ యజుర్వేదము నందు చెప్పబడిన శ్రీ మహా సరస్వతి అమ్మవారి మంత్రములతో నిర్వహిస్తున్నాము. భక్తాదులు ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు బాలబాలికలు హోమమునందు పాల్గొని శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆశీస్సులు పొందగలరు.(హోమ ద్రవ్యములు దేవాలయం వారు ఏర్పాటు చేయుదురు.)శ్రీ విద్యా గణపతి , శ్రీ సరస్వతి, శ్రీ మేధా దక్షిణామూర్తి సంపూర్ణ హోమ రుసుము-3500/-హోమ సంకల్పం-116/-హోమం సమయము( ఉదయం 11:30 గంటలకు ప్రారంభం.) హోమం కొరకు సంప్రదించగలరు.జి.వినయ్ కుమార్ శర్మ.(కృష్ణ యజుర్వేద క్రమ పండితులు)8919495919 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777..

## కర్నూలు నేతాజీ నగర్ పార్కును అభివృద్ధి చేస్తాం:- కమిషనర్...



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని నేతాజీ నగర్ పార్కును అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ్ హామీ ఇచ్చారు. సోమవారం స్పందనలో నేతాజీ నగర్ వాసులు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. పిల్లలు ఆడుకోవడానికి సౌకర్యాలతో పాటు జిమ్ ఏర్పాటు చేయాలని నేతాజీ నగర్ ప్రజలు కోరారు. పార్కులోని చెట్లు ఎండిపోకుండా నీరు పోసేందుకు సిబ్బందిని నియమించాలని కోరారు. స్పందించిన కమిషనర్ తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ...



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 శ్రీశైలం..ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో స్వామి, అమ్మవార్ల దర్శనార్థమై సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి, అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి సామూహిక అభిషేకాలు, అమ్మ వారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

### శ్రీశైల దేవస్థాన గో సంరక్షణ నిధికి భక్తుల విరాళం..

విభారె న్యూస్ ఫిబ్రవరి 12 శ్రీశైలం..11.02.2024 తేదీన శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో గో సంరక్షణ పథకానికి విరాళంగారూ. 1,00, 111/-లను గొల్లపూడిశ్రీనివాసరావు,బాపట్ల వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్ కు అందజేయడం జరిగింది. వీరికి దేవాలయం వారు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి స్వామి వారి పట్టు వస్త్రా లను సమర్పించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. స్వామి అమ్మ వార్ల చిత్రపటాన్ని అందజేశారు.



# ఘనంగా చార్లెస్ డార్విన్ జయంతి....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 12డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవపరిణామ సిద్ధాంత కర్త చార్లెస్ డార్విన్ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చార్లెస్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం ప్రకారం జీవులు ఏకకాలంలో పుట్టలేదని ,ఏక కణజీవుల నుంచి బహుకణ జీవులుగా కోట్లాది సంవత్సరాలుగా జరుగుతున్న పరిసరాల మార్పులు, జీవుల జన్యు మార్పులుగా మారి, ఈ పరిణామం కోట్ల కొలది సంవత్సరాలు కొనసాగి నేటి ఆధునిక మానవుడిగా మానవుడు ఆవిర్భవించాడని, జీవుల ఎంపిక ప్రకృతి వరణం ద్వారా జీవుల శారీరక మార్పులు జరిగి, ఈ మార్పులు జన్యు మార్పులు గా మారి,ఈ జన్యు మార్పులు జీవుల జీవ పరిణామం ప్రస్తుత అత్యున్నత మానవుడు ఆవిర్భవించాడని తెలియజేశారు. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం సామాన్య ప్రజల్లోకి, అర్థమయ్యేటట్లు తీసుకుపోవడం వల్ల మనిషి ,ఇతర జీవులు ఎలా క్రమంగా పరిణామం చెందాయో సామాన్య ప్రజలు తెలుసుకోవడం వల్ల ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలుతొలగిపోయిశాస్త్రీయసమాజంగాఆవిర్భ వించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులు కాబట్టి పాఠశాలల్లో నేటి విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని అధ్యయనం చేయడం ద్వారా భవిష్యత్తు పౌరులు శాస్త్రీయ పౌరులుగా రూపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ఉపాధ్యాయులుశివప్రసాద్,సుబ్బారెడ్డి, వెంకటరమణ, లక్ష్మయ్య ,రవిశేఖర్, వెంకట లక్ష్మి, రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి,సుబ్బరాయుడు,విజయకుమార్,సుభాన్, శ్రీనివాసులు,జయ సుబ్బ రాయుడు,శివన్న,బాబు, ఆదినారా యణ, సురేష్, లీలావతమ్మ, దేవేంద్రప్ప,భాను ప్రకాష్ రెడ్డి, భారతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు,మునిరాజు,మహేష్,అల్లిపీరా,చంద్ర, పాల్గొన్నారు.


# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.......





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 12 రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నడ్రైవర్ల మేడకు ఉరితాడు లాంటి భారత న్యాయ సంహిత 2023 హిట్ అండ్ రన్ చట్టం రద్దు కొరకు ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.శివరాం,డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏ.వి.భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం సేగు థియేటర్,బీసీ హాస్టల్,కోట్ల వారి పల్లి తదితర ప్రాంతాలలో సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టంలోని సెక్షన్ 106/1 ప్రకారం ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ కు పదేళ్ల జైలు శిక్ష,7 లక్షల జరిమానా,ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి డ్రైవర్ పారిపోతే హిట్ అండ్ రన్ సెక్షన్ 106/2 ప్రకారం పదేళ్ల జైలు శిక్ష,10 లక్షల జరిమానా విధింపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.అనుకోకుండా జరిగే ప్రమాదాలకు అనేక రకాల కారణాలు ఉంటాయని వాటికి డ్రైవర్లను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసం అని,ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే డ్రైవర్ ఉండాలంటే అతని ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని వారు ప్రశ్నించారు.దేశానికి వెన్నెముక లాంటి రవాణా రంగంలో ప్రజా రవాణా,సరుకు రవాణా చేసే ఆటోలు మొదలు కొని భారీ వాహనాల డ్రైవర్లు కూడా దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షుఅన్నట్టు అత్యంత ప్రమాదకరమైన వృత్తిని జీవనాధారంగా చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు.ఈ చట్టం అమల్లోకి రావడం వల్ల తమ బ్రతుకులు అధోగతి పాలు అవుతాయని డ్రైవర్లు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు.ఈ చట్టం మోటర్ సైకిల్ నుండి అన్ని రకాల వాహనాలు నడిపే డ్రైవర్లకు వర్తిస్తుందని కనుక అందరూ సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జీవో నెంబర్ 21 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వాహన టాక్స్ లు,పెనాల్టీలు,10% నుండి 100% పెంచడం,ఆకాశాన్ని అంటుతున్న పెట్రోల్,డీజిల్ ధరలు,వాహన విడిభాగాల ధరలు,టోల్ చార్జీలతో గిట్టుబాటు కాక రవాణా రంగ కార్మికుల తో పాటు వాహన యజమానులు అప్పుల పాలు అవుతున్నారన్నారు.ఇప్పటికే సంక్షోభంలో ఉన్న రవాణా రంగం ప్రభుత్వం అనాలోచిత విధానాలతో తెస్తున్న కఠినచట్టాలతో తీవ్రంగా కార్మికుల కొరత ఏర్పడి మరింత సంక్షోభంలోకి కూరుకు పోతుందని దీనివల్ల ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధార పడిన డ్రైవర్,క్లీనర్ లతోపాటు పరోక్షంగా ఆధార పడిన మెకానిక్ లు,పంచర్ షాప్,ఎలక్ట్రిషన్ తదితర అన్ని వర్గాల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రమాదాలకు అసలు కారణాలను పరిశీలించి,సమస్యలను పరిష్కరించాలని,రోడ్ల వెడల్పు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని,ప్రజలలో రహదారి భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఇవేవీ చేయకుండా ప్రభుత్వాలు తమ కర్తవ్యాలను విస్మరించి డ్రైవర్లను శిక్షించినంత మాత్రాన ప్రమాదాల నివారణ సాధ్యం కాదన్నారు.కనుక ఆ చట్టాలను వెంటనే రద్దు చేసి రవాణా రంగాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,మద్దిలేటి,రామకృష్ణ, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో వచ్చిన 76 ఫిర్యాదులకు విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం. - జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపీఎస్.



విభారె న్యూస్ ఫిబ్రవరి 12 కర్నూలు (జిల్లా ప్రతినిధి). .విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్.స్పందన కార్యక్రమానికి 76 ఫిర్యాదులు .స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) వి ఆర్ ఓ,పంచాయితీ సెక్రటరీ గవర్నమెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నా నుండి నెల్లూరు కు చెందిన విజయనిర్మల, ఆమె భర్త సుధాకర్, విజయవాడ కు చెందిన గీత లు కలిసి ఒక్కొక్కరి నుండి రూ.6 లక్షల చొప్పున మొత్తం రూ.24 లక్షలు తీసుకొని నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చి మోసం చేశారని ఆస్పరి మండలం, ములుగుందం కు చెందిన చిన్న తిక్కయ్య ఫిర్యాదు చేశారు. 2) నా పొలాన్ని అన్యాయంగా రిజిస్టర్ చేసుకోవాలని సాగులో ఉన్న జొన్న పంటను కొందరు వ్యక్తులు దొంగలించుకున్నారని హోళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన మహేష్ ఫిర్యాదు చేశారు. 3)నా యొక్క ఇంటికి రస్తా లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆస్పరి మండలం,ఆస్పరి గ్రామానికి చెందిన షేక్షావలి ఫిర్యాదు చేశారు. 4)మామిదలపాడు గ్రామంలోని లాండ్రి స్థలములోకి అక్రమంగా ప్రవేశించిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు , సంతోష్ నగర్ కు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. 5) ఆర్మీ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నంద్యాల జిల్లా, ఆత్మకూరు కు చెందిన దుర్గ ప్రసాద్ రూ.7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు,బాలజీ నగర్ కు చెందిన తాహెరా, సాజిదాలు ఫిర్యాదు చేశారు. 6)ఫానుక్ ఇండియా అను ఆన్ లైన్ బిజినెస్ చేస్తూ ఉంటే గుర్తు తెలియని వ్యక్తులు నా ఖాతా నుండి రూ. 80 వేలు తీసుకొని మోసం చేశారని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన హెబ్సిబా ఫిర్యాదు చేశారు. 7)కుమారుడు అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు,కుమ్మరి గేరి కి చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి,బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు,లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు,సిఐ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12 పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు . సోమవారం గుడ్ షపర్డు ఏరియా లలిత నగర్. విశ్వనగర్ పట్టణంలో పలు ప్రాం తాలలో ఉదయం 6గంటల నుంచే వార్డులో తిరుగుతూ శానిటేషన్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. శానిటేషన్ కార్మికులతో రోడ్లు డ్రైనేజీ లను శుభ్రం చేయిస్తున్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకి రెడ్డి. . డీఈ మధు కుమార్ . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మీనారాయణ. శానిటేషన్ ఇన్ స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఉన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190